సాక్షి ఏలూరు

శనివారం | 27 | జనవరి | 2024



అధ్యయనోత్సవాలు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి.



అలరించిన నృత్య ప్రదర్శన

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మావుళ్లమ్మవారి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద కూచిపూడి, జానపద నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



ఘనంగా చండీహోమం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని చండీహోమం జరిపించారు. ఆలయ చైర్మన్ రాజాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

న్యూస్‌రీల్

న్యాయవ్యవస్థది ప్రముఖ పాత్ర



ఏలూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తంకుమార్

ఏలూరు (టూటౌన్): దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి న్యాయవ్యవస్థ ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ అన్నారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుసంపన్నమైన సంస్కృతి, సహనం, శ్రేయస్సుకు పేర్గాంచిన ఏలూరు జిల్లా న్యాయవ్యవస్థకు సహకరిస్తూ దానిలో తాను భాగమైనందుకు గర్విస్తున్నానన్నారు. 2023 చివరకు జిల్లాలో 65,538 పెండింగ్ కేసులు ఉండగా గతేడాది 30,338 కేసుల ఇన్‌స్టిట్యూషన్‌లను, 28,352 కేసులను డిస్పోజ్ చేశామన్నారు. ముఖ్యంగా నాన్ బెయిలబుల్ వారంటీలో పురోగతి సాధించామన్నారు. అలాగే న్యాయవాదుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, హోమియో మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మొదటి అదనపు జిల్లా జడ్జి జి.రామ్‌గోపాల్, జిల్లా కోర్టు న్యాయమూర్తులు, ఏపీ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ సభ వాయిదా

ఏలూరు టౌన్: ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సన్నాహక సభను ఫిబ్రవరి 1వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈనెల 30న చేపట్టాల్సిన సభ అనివార్య కారణాలతో వాయిదా వేసినట్టు వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని తెలిపారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల పరిధిలో వైఎస్సార్‌సీపీ నేతలు, కేడర్, అభిమానులకు దిశానిర్దేశం చేస్తూ సన్నాహక సభ నిర్వహించనున్నామన్నారు. ఏలూరు జాతీయ రహదారిపై ఆశ్రం కళాశాల జంక్షన్ సమీపంలో సభ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

జీఎస్టీ చట్టంపై అవగాహన అవసరం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఏలూరు (మెట్రో): జీఎస్టీ చట్టంపై అవగాహన పెంచుకుని ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ డి.శ్రీలక్ష్మి అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పారదర్శకంగా పదోన్నతులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. బోర్డ్ చెక్‌పోస్ట్ విషయంలో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఉద్యోగులు డిప్యూటీ కమిషనర్ కె.రామబాబు, అసిస్టెంట్ కమిషనర్ పి.విజయ్ భాస్కర్‌ను కలిసి క్యాలెండర్లను అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బి.రాజారత్నం, ట్రెజరర్ వీజే విల్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.జయరాజు, జిల్లా ఉమెన్ రిప్రజంటేటివ్ వైఎం వీణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రగతి సందేశం

గణతంత్ర స్వర్ణోత్సవం
- అట్టహాసంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- అభివృద్ధి, సంక్షేమంలో జిల్లా ముందంజ
- కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



భారత్ మాతాకీ జై.. ఏలూరు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు



దేశం మనదే.. తేజం మనదే.. చిన్నారుల నృత్య ప్రదర్శన



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఏలూరు (మెట్రో): జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ ముందుకు సాగుతున్నామని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఏలూరులో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 75వ గణతంత్ర దినోత్సవాలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశం ఇచ్చారు. జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి తీరును వివరించారు. ఏలూరులో మెడికల్ కళాశాల ఏర్పాటు, జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రి ఆధునికీకరణకు పెద్దపీట వేస్తున్నామన్నారు. నూజివీడులో రూ.275 కోట్లతో మామిడి పల్ప్ యూనిట్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించి ప్రక్రియ చేపడుతున్నామన్నారు. 2023–24లో రైతు భరోసా–పీఎం కిసాన్ ద్వారా 1,92,000 కుటుంబాలకు రూ.197 కోట్లు అందించామన్నారు. మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులకు 1500 క్వింటాళ్ల విత్తనాలను రూ.1.20 కోట్ల రాయితీతో అందించామన్నారు. 444 సీహెచ్‌సీ గ్రూపులకు ట్రాక్టర్లు, రూ.15 కోట్ల రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు. గతేడాది మార్చిలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.1.16 కోట్ల పరిహారం అందజేశామని చెప్పారు.

- జిల్లాలో 2.65 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, కోకో సాగులో ఏలూరు జిల్లా దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.
- జగనన్న పాలవెల్లువ కింద రోజు 18 వేల లీటర్ల పాలు సేకరిస్తూ రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచామన్నారు.
- రూ.78 కోట్లతో తమ్మిలేరు పరిరక్షణ గోడల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు.
- 93 శాతం పోలవరం కుడి ప్రధాన కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు 412 టీఎంసీల గోదావరి జలాలు కృష్ణాకు మళ్లిస్తున్నామన్నారు.
- రూ.263 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని కలెక్టర్ అన్నారు.
- గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ.261 కోట్లు ఖర్చు చేసి 614 భవనాలు పూర్తి చేశామన్నారు.
- జలజీవన్ మిషన్‌లో రూ.456 కోట్లతో 1,784 పనులకు 665 పనులు పూర్తి చేసి రూ.40 కోట్లు ఖర్చు చేశామన్నారు.
- జగనన్న కాలనీల్లో తాగునీటి కోసం రూ.150 కోట్లతో మంజూరైన 750 పనుల్లో 53 పనులు పూర్తి చేశామన్నారు.
- జిల్లాలో రూ.112 కోట్లతో మూడు సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తికాగా ధర్మాజీగూడెంలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.
- నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో 81,166 మందికి ఇళ్ల స్థలాలు, 30,092 పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశామన్నారు.
- శాశ్వత భూహక్కు ద్వారా 572 గ్రామాల్లో 4,919 చ.కి.మీ విస్తీర్ణంలో డ్రోన్ ఫ్లయింగ్ చేశామన్నారు.
- రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ద్వారా 92,874 గృహాలు రూ.1,780 కోట్లతో మంజూరు చేసి ఇప్పటికే 29,080 ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామన్నారు.
- విద్యార్థులకు అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెనల కింద కోట్లాది రూపాయల లబ్ధి చేకూర్చామన్నారు.
- వైఎస్సార్ ఆసరా కింద 35,755 సంఘాలకు రూ.328.44 కోట్లు జమచేశామన్నారు.
- అటవీ హక్కుల చట్టం ద్వారా 2,686 మందికి ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు, 366 మందికి డీకేటీ పట్టాలు, 168 మందికి సామాజిక పట్టాలు అందించామన్నారు.
- జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో 44,946 ఫిర్యాదులు రాగా వాటిలో 43,970 పరిష్కరించామని కలెక్టర్ అన్నారు.



వేడుకలను తిలకిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జేసీ లావణ్యవేణి

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సీహెచ్ పురుషోత్తమ్ కుమార్, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వందనం

పోలీస్ శాఖకు చెందిన ఏడు విభాగాల కంటింజెంట్లు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జీఎస్‌పీ పవన్ కుమార్ సారథ్యంలో గౌరవ వందనం అందించారు. అనంతరం పవన్‌కుమార్‌ను కలెక్టర్ మెమెంటోతో సత్కరించారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.



స్టాల్స్ భళా.. పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్పీ

సాంస్కృతిక సంబరం

ఏలూరు అక్షర పాఠశాల, సెయింట్ థెరిస్సా బాలికల హైస్కూల్, కొయ్యలగూడెం మండలం పరింపూడి హైస్కూల్, గోపన్నపాలెం వ్యాయామ కళాశాల, కుక్కునూరు, వేలేరుపాడు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. గోపన్నపాలెం విద్యార్థులు మొదటి, సెయింట్ థెరిస్సా విద్యార్థులు ద్వితీయ, కుక్కునూరు, వేలేరుపాడు విద్యార్థులు తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. అక్షర పాఠశాల విద్యార్థులకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. జిల్లాలో పలు శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటుచేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శ్రీనిధి ద్వారా 22,300 మందికి రూ.154.82 కోట్లు అందించారు. ఉద్యాన, పశుసంవర్థక, డీఆర్‌డీఏ స్టాల్స్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి.

అభివృద్ధి శకటం : జిల్లాలో పలుశాఖలకు సంబంధించిన సంక్షేమం, అభివృద్ధిపై శకటాలు ప్రదర్శించారు. విద్యాశాఖ శకటం మొదటి డ్వామా శకటం ద్వితీయ, వ్యవసాయశాఖ శకటం మూడో బహుమతి, మత్స్యశాఖ శకటం కన్సలేషన్ బహుమతులు గెలుచుకున్నాయి.



విన్యాసం.. అబ్బురం.. గోపన్నపాలెం వ్యాయామ విద్యార్థుల ప్రదర్శన



మహిళకు పట్టం.. డీఆర్‌డీఏ శకటం

చింతమనేనీ ఖబడ్దార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు, చిత్రంలో ఎంపీ శ్రీధర్

పెదపాడు: బీసీ అనే పదం కూడా ఉచ్ఛరించడానికి మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు అర్హత లేదని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మండిపడ్డారు. ఎంపీ కోటగిరి శ్రీధర్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి శుక్రవారం మండలంలోని నాయుడుగూడెం నుంచి ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. యాత్రలో భాగంగా సత్యవోలులో ఆయన మాట్లాడుతూ జయహో బీసీ అంటూ సత్యవోలుకి వచ్చిన టీడీపీ నాయకుల ఫ్లెక్సీల్లో బీసీల ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఫొటోలను కూడా పెట్టలేదని, బీసీల గురించి మాట్లాడే అర్హత వారికి లేదన్నారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతమనేనిపై నిప్పులు చెరిగారు. మండలంలో జరిగిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు. హుందా రాజకీయాల కోసం గొడవలు లేకుండా ఉండాలని చూస్తున్నామన్నారు. కోటేశ్వరదుర్గాపురంలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామని, గత టీడీపీ హయాంలో 28 వేల మందికి పింఛన్లు ఇస్తే ఇప్పుడు 39 వేల మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. తమ నాయకుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు.

మద్ది ఆలయ చైర్‌పర్సన్‌గా సరిత



ధర్మకర్తల మండలి సభ్యులు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది అంజనేయ స్వామి ఆలయ చైర్‌పర్సన్‌గా కీసరి సరిత ఎన్నికయ్యారు. ముందుగా ధర్మకర్తల మండలి సభ్యులుగా కీసరి సరిత, నూజివేటి ఏడుకొండలు, మల్నీడి బాబి, దండు వెంకట కృష్ణంరాజు, మానికల బ్రహ్మానందరావు, పరపతి భాగ్యలక్ష్మి, పాములపర్తి యువరాణి, బల్లే నాగలక్ష్మి, జెట్టి దుర్గమ్మ, ప్రత్యేక ఆహ్వానితులుగా చిలుకూరి సత్యనారాయణరెడ్డి, కర్పూరం రవితో ఈఓ ఆకుల కొండలరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్‌గా సరితను ఎన్నుకున్నారు. వీరిని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి అభినందించారు.

క్లుప్తంగా

నేటి నుంచి బైబిల్ మిషన్ మహాసభలు



బైబిల్ మిషన్ మహాసభల స్వాగత ద్వారం

ఉంగుటూరు: మండలంలోని నాచుగుంట వద్ద శనివారం నుంచి బైబిల్ మిషన్ మహాసభలను నిర్వహించనున్నారు. శనివారం నుంచి సోమవారం వరకూ మూడు రోజుల పాటు ఈ సభలు సాగుతాయి. ఈ సభలకు ఏర్పాట్లను భారీ ఎత్తున చేశారు. సంగీతవిభావరికి ప్రత్యేక వేదికను నెలకొల్పారు. ముఖ్యంగా నాచుగుంట వంతెన వద్ద నుంచి సభాస్థలి వరకు ట్యూబ్ లైట్లు ఏర్పాట్లు చేశారు. జాతీయరహదారిపై బారీకేడ్లు ఏర్పాట్లు చేశారు. బైబిల్ మిషన్ మహాసభల చైర్మన్ దైవారావు, వైస్ ప్రెసిడెంట్ ఎ.దైవారావు, సెక్రటరీ ఇమ్మానుయేలు, జాయింట్ సెక్రటరీ ఇమ్మానుయేలు రాజు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

మున్సిపల్ శాఖలో బదిలీలు

ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున నగరపాలక, పురపాలక సంఘాల కమిషనర్లు, అదనపు కమిషనర్లను బదిలీలు చేస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు నగరపాలక సంస్థ, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు అధికారులను బదిలీ చేశారు. ఏలూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా పని చేస్తున్న సీహెచ్ వీవీ బాపిరాజును కృష్ణాజిల్లా మచిలీపట్నం కమిషనర్‌గా బదిలీ చేయగా, అక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న జి.చంద్రయ్యను ఏలూరు కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా నియమించారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సెక్రటరీగా పని చేస్తున్న సీహెచ్ తిరుమలరావును విజయనగరం అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇడా అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఎ.వెంకట్రావును కాకినాడ జిల్లా తుని కమిషనర్‌గా నియమించారు.

నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా హేమమాలిని

నూజివీడు: నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా కె.హేమమాలిని నియమితులయ్యారు. ఈమె గుంటూరు జిల్లా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ మూడేళ్లకు పైగా కమిషనర్‌గా పని చేస్తున్న సయ్యద్ అబ్దుల్ రషీద్‌ను అద్దంకి మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



రూ.8 లక్షల వరకు లబ్ధి



జగనన్న ద్వారా రుణమాఫీ చేయడంతో మా శ్రీలక్ష్మి గ్రూపునకు రూ.8 లక్షల వరకు లబ్ధి చేకూరింది. దాంతో పాటు మరో రూ.40 వేలు వడ్డీ రాయితీ కూడా అందింది. మూడు విడతలుగా ఒక్కో సభ్యురాలికి రూ.64 వేలు వచ్చాయి. ఈనెలలో మరో రూ.21 వేల లబ్ధి అందనుంది. జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆసరా మొత్తం వ్యవసాయ, వ్యాపార అవసరాలకు తోడ్పడుతుంది.

– కుక్కల ధనరత్నకుమారి, మేడపాడు, యలమంచిలి మండలం

పథకాలతో సాఫీగా జీవనం



రాష్ట్రంలో పార్టీలు, కులాలు, మతాలకతీతంగా పథకాలు అందుతున్నాయనడానికి నేనే ఉదాహరణ. నేను కమ్యూనిస్టు పార్టీలో ఉన్నా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. నాకు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చూపిస్తే రూ.10 లక్షలు ఖర్చవుతుందన్నారు. అంత స్థోమత నాకు లేదు. ఆ సమయంలో ఆరోగ్యశ్రీ వర్తిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు ఇంటికి తిరిగి వస్తుండగా ఖర్చుల నిమిత్తం రూ.8,400 ఇచ్చారు. అలాగే నా భార్యకు వైఎస్సార్ ఆసరాతో పాటు కాపు నేస్తం లబ్ధి చేకూరింది. వలంటీర్ నా ఇంటికి వచ్చి వివరాలు తీసుకోవడంతో ఈనెల నుంచి పింఛన్ మంజూరయ్యింది. పింఛన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు వర్తిస్తుండటంతో మా కుటుంబ జీవనం సాఫీగా సాగుతోంది.

– వీరా పాండు రంగారావు, మొగల్తూరు

లక్షన్నర సాయం ఎవరిస్తారు..?



నా భర్త చిరుద్యోగి. కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉన్న తరుణంలో జగనన్న ప్రభుత్వం ఆదుకుంది. మూడేళ్లలో ఆసరా సాయం కింద రూ.73 వేలు అందించారు. నాలుగో విడత సుమారు రూ.24,360ను నా ఖాతాలో జమచేశారు. డ్వాక్రా రుణమాఫీతో ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. గత చంద్రబాబు పాలనలో రుణమాఫీ అని చెప్పి ఎన్నికల సమయంలో పసుపు–కుంకుమతో సరిపెట్టారు. మా పాపకు అమ్మఒడి కింద మూడేళ్లలో రూ.42 వేలు అందాయి. సున్నావడ్డీ ద్వారా నేను రూ.7,200 లబ్ధి పొందాను. మొత్తంగా మూడేళ్లలో రూ.1.46 లక్షలకు పైగా ప్రభుత్వం నుంచి సాయం అందుకున్నా. సీఎం జగన్ మేలు మరువలేం.

– రెడ్డి శ్యామల, గృహిణి, ఆకివీడు

ఆ ఆనందం వెలకట్టలేనిది

సంపాదించిన సొమ్ముతో మంచి పనులు చేయాలని మాజీ ఎంపీ కావూరి పిలుపు



భోగాపురంలో రూ.10 కోట్ల చెక్కును అందిస్తున్న మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు

పెదపాడు : సంపాదించిన సొమ్మును మంచి పనులకు వినియోగిస్తే వచ్చే ఆనందాన్ని వెలకట్టలేమని, ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదిస్తారని వారిలో కొంతమంది మాత్రమే మంచి పనులకు దానిని ఖర్చు చేస్తారని మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు తెలిపారు. మండలంలోని భోగాపురం వద్ద ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండాను విజయవాడ నున్న గ్రామంలోని సమరసత గంగానమ్మ ఆలయ పూజారి పెయ్యాల గురువయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కావూరి మాట్లాడుతూ తన కుమారుడు భాస్కర్ తమ సంపాదనలో రూ.10 కోట్లు నిధిని మంచి పనులకు అందించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన జీవిత ప్రస్థానం రూ.7లక్షలతో ప్రారంభమైందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంపాదనలో ఇతరులు దానం చేయాలని ఆలోచన కలిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రాంతీయ సంచాలక్ భరత్ జీ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠతో భారతీయ సాంస్కృతిక బంధం మరింత బలపడిందన్నారు. గీతం యూనివర్సిటీ అధినేత భరత్ మాట్లాతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం జాతీయ జెండా ప్రాంగణ స్థలాన్ని ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థకు రిజిస్ట్రేషన్ చేయించి దాంతో పాటు రూ.10 కోట్ల చెక్కును ఆర్ఎస్ఎస్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా భారీ జాతీయ పతాక స్తూపం వద్ద జరిగే వేడుకలకు సహకరిస్తున్న కావూరి సాంబశివరావు కార్యాలయ సిబ్బంది పీఆర్వో పులి శ్రీరాములు, జెండా సూపర్ వైజర్ రమేష్, హెల్పర్ చాట్ల రాజు, టైలర్ మూర్తిలను భరత్ సత్కరించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు కొమ్మరాజు స్వయంభూ, వెలగపూడి రామకృష్ణ భూపిరాజు శ్రీనివాసరావు, కట్నేని కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న పెద్దపులి

- సత్తెన్నగూడెం, పెరుగ్గూడెంలో పులి జాడలు
- పాదముద్రలు సేకరించిన అటవీశాఖ అధికారులు



ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ ద్వారా సేకరించిన పులి పాదముద్ర



పెరుగ్గూడెంలో పులిఅడుగులను సేకరిస్తున్న అధికారులు

ద్వారకాతిరుమల : మండల ప్రజలకు మళ్లీ పులి భయం మొదలైంది. సత్తెన్నగూడెం గ్రామ శివారులోని ఒక తోటలో శుక్రవారం పెద్ద పులి జాడలు కనిపించాయి. దాంతో ఆ ప్రాంత వాసులు భయపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, నల్లజర్ల మండలాల ప్రజలను గత ఐదు రోజుల నుంచి పులి భయం వెంటాడుతోంది. తాజాగా ద్వారకాతిరుమల మండలం సత్తెన్నగూడెం శివారులోని ఒక తోటలో రైతులకు పులి జాడలు కనిపించాయి. దాంతో వారు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి ఎస్‌వీకే కుమార్, డీఆర్వో రామలింగాచార్యులు, సెక్షన్ అధికారి జగదీష్, బీట్ అధికారులు మెహబూబ్, కె.దుర్గారావు, సిబ్బంది ఉదయం పులి పాద ముద్రలను ప్లాస్టరాఫ్ ప్యారీస్ ద్వారా సేకరించారు. అవి పెద్ద పులి పాద ముద్రలేనని వారు ప్రాథమికంగా అంచనా వేశారు. దాన్ని నిర్ధారించేందుకు వైల్డ్‌లైఫ్ ల్యాబ్‌కు పాదముద్రను పంపారు. అలాగే చుట్టు పక్కల పొలాలను పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు.

పెరుగ్గూడెంలో భయం..భయం

దెందులూరు: మండలంలోని పెరుగ్గూడెం గ్రామ పొలాల్లో పెద్ద పులి (మగ) సంచారం వాస్తవమేనని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్‌వీ కుమార్ అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెం గ్రామానికి సిబ్బందితో కలిసి పులి సంచరించిన పొలాలను, ప్రాంతాన్ని పరిశీలించారు. పులి అడుగులను నిర్ధారించారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గేదెలను, ఆవులను, మేకలను బయట కట్టివేయవద్దన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే 1800 4255 909 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

ఆహ్లాదకరంగా 'హైటీ'



'హై టీ'కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రాత్రి 'హై టీ'కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని జిల్లా కలెక్టర్ దంపతులు ప్రసన్న వెంకటేష్, డాక్టర్ మానస, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య కార్యక్రమాలు, పాటల పోటీలు, క్విజ్, అధికారుల దంపతులతో సరదాగా నిర్వహించిన కార్యక్రమాలు ఎంతో ఉల్లాసపరిచాయి. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్, ఐజీ అశోక్ కుమార్, ఫస్ట్ ఏడీజే జి.రామ్ కుమార్, జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డీఎఫ్ఓ రవీంద్రధామ, ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, సెబ్ జాయింట్ డెరైక్టర్ ఎన్.సూర్య చంద్రరావు, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఎన్ఎస్‌కె ఖాజావలీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, పలువురు, న్యాయమూర్తులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాపాలన

ఏలూరు టౌన్: భారత రాజ్యాంగ స్ఫూర్తితో దేశాభివృద్ధికి, సమగ్రతకు, సమైక్యతకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి జీవించాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో జాతీయ జెండాను ఐజీ అశోక్‌కుమార్ ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.

ఎస్పీ కార్యాలయంలో..

భారతదేశంలోని ప్రతి పౌరుడూ దేశసమగ్రత, అభివృద్ధి, సమైక్యతకు పాటుపడాలని ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరులోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్ స్కూల్లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్, డీఎస్పీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలి



దుద్దుకూరులో ఎమ్మెల్యే బాలరాజు దంపతులతో ఏలూరు ఎంపీ సమన్వయకర్త సునీల్‌కుమార్

బుట్టాయగూడెం: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్ అన్నారు. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో శుక్రవారం నిర్వహించిన ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులుఉ వాటిని తిప్పికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు పాల్గొన్నారు.

సేవలకు సలాం

జిల్లావ్యాప్తంగా ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సత్కరించారు. ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలను అందించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ మేరీప్రశాంతి, ఆయా శాఖల ఉన్నతాధికారుల చేతుల మీదుగా పురస్కారపత్రాలు అవార్డులను అందుకున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు/ఏలూరు (మెట్రో)



అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ



ఎం.వెంకటేశ్వర్లు, డీఆర్ఓ · ఎన్.సూర్యచంద్రరావు, ఏ ఎస్పీ · ఎం. సూర్యతేజ, ఐటీడీఏ పీఓ · ఎండీ ఖాజావలీ, ఆర్డీఓ · జీవీఎస్ఆర్ఎంశర్మ, ఎఫ్‌సీ జిల్లా అధికారి · జి.నెహ్రూబాబు, పశుసంవర్ధక శాఖ జేడీ · కె.బాబ్జి, ఎపిక్ జోనల్ మేనేజర్ · ఎన్.వరప్రసాద్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి · ఎన్.పుష్పలత, బీసీ కార్పొరేషన్ ఈడీ · ఆర్. రూనీస్‌రాణి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ · ఎ. రాము, డ్వామా పీడీ · జి. ప్రభాకర్, అడాల్ట్ డిప్యూటీ డైరెక్టర్



పి. శ్యామ్‌సుందర్, డీఈఓ · ఆర్ఎస్ కుమారేశ్వరన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ · ఎస్.రవిశంకర్, డీఎఫ్ఓ వైల్డ్‌లైఫ్ · ఎస్.రామ్మోహన్, ఉద్యానశాఖ ఆఫీసర్ · కె.రవికుమార్, హౌసింగ్ జిల్లా అధికారి · సీహెచ్ఆర్‌వీ స్వామి, సబ్‌జైల్ ఆఫీసర్ · బి.రవికుమార్, మైనింగ్ ఆఫీసర్ · ఎస్.శర్మిష్ఠా, డీఎంఅండ్‌హెచ్ఎస్ · డి.పాల్‌సతీష్‌కుమార్, హెల్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ · పి.భవానిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ · తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డీపీఓ · కె.కేదారేశ్వరరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ



జి.జాన్‌మోషే, సూపరింటెండెంట్ ఇంజినీర్ · ఎస్.శాంతకుమారి, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ · సీహెచ్ సూర్య చక్రవేణి, డీసీపీఓ · కె.సుబ్బారావు, సీఈఓ · కె.సాయిప్రసాదరావు జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ · బి. రమాదేవి, ఏడీ · కె.సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ · ఎస్ఎస్ కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ · కె.బాలమహేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ · పి.జయభార్గవి, జూనియర్ అసిస్టెంట్ · కె.విజిత, ఓఎస్ · కె.నాగరాజు, కలెక్టర్ సీసీ



వీ.సుధారాణి, సీనియర్ అసిస్టెంట్ · బి.సోమశేఖర్ తహశీల్దార్ ఏలూరు · కె.శ్రీనివాస్ తహశీల్దార్, ముదినేపల్లి · జి.విజయకుమార్‌రాజు, తహశీల్దార్, పెదపాడు · కె.గాయత్రి డీటీ · కె.సాయికిరణ్ రీసర్వే డీటీ, · ఎ.వేదసాయిరమేష్ సీనియర్ అసిస్టెంట్, ఉంగుటూరు · జె.శ్రీనునాయక్ ఎంఆర్ఐ ఏలూరు · పీవీ మూర్తి సర్వేయర్ పెదవేగి · ఎస్‌కే జమాలుద్దీన్ జూనియర్ అసిస్టెంట్ · కె.హేమచంద్ వీఆర్ఓ, కైకలూరు · ఎ.వీరబాబు సర్వేయర్, ఏలూరు · వి.నాగరాజు సర్వేయర్, కైకలూరు · కె.రఘునాథబాబు వీఆర్ఓ, తంగెళ్లమూడి · ఎం.సోమేశ్వరరావు వీఏఓ,జంగారెడ్డిగూడెం · మెహర్‌ప్రభు, డిప్యూటీ సర్వేయర్,జంగారెడ్డిగూడెం



ఎం. అశోక్‌కుమార్ డీటీ కొయ్యలగూడెం · ఎస్.రాధాకష్ణ డీటీ, టీ.నర్సాపురం · జీఎస్ఎల్ రూపారాణి సీనియర్ అసిస్టెంట్ · వి.శ్యామల సర్వేయర్, కామవరపుకోట · ఎ.సుజాత, వీఆర్ఓ ద్వారకాతిరుమల · ఈ. శ్రీనివాసులు డీఎస్పీ, ఏలూరు · వి.వెంకటేశ్వరరావు సీఐ, ఏలూరు త్రీటౌన్ · ఎంబీఎస్ మల్లేశ్వరరావు సీఐ, చింతలపూడి · ఎం.జయబాబు ఎస్సై, తడికలపూడి · ఎం.లక్ష్మణబాబు ఎస్సై, ఏలూరు వన్‌టౌన్ · ఎం.కుటుంబరావు సీఐ, ముసునూరు · ఎన్.గజపతిరావు ఏఎస్సై · కె.హనుమంతరావు ఎఎస్సై, ఏలూరు · పి.శ్రీనివాస్ హెచ్‌సీ, నిడమర్రు · ఎస్.నాగరాజు పీసీ, చేబ్రోలు · సీహెచ్ చెన్నకేశవులు ఏఓ, కొయ్యలగూడెం



వి.ప్రదీప్ కుమార్ ఏఓ, పెదపాడు · ఉషారాణి ఏఓ, ఏలూరు · బి.సర్వేశ్వరరావు వీఏఏ, భోగోలు · చెర్రి హరిప్రియ వీహెచ్ఏ, వేగవరం · ఎం.సత్యవాణి వీఏఏ, వట్లూరు · ఐ.సాయిరమేష్ ఏడీ, భీమడోలు · బీఎస్‌వీ లక్ష్మీనారాయణ ఏడీ, ఏలూరు · జి. శివనాగేంద్రబాబు వీఏఎస్, జీలకర్రగూడెం · చావా వాణిసంధ్య వీఏఎస్, పెదపాడు · ఎండీ అక్రమ్ అలీ, ఓఏ · ఎన్‌వీ సూర్యకుమారి, ఏపీఓ · ఏవీ విజయలక్ష్మి, డ్వామా · వి.రమేష్, పీసీఎస్ఎస్ · కేఎలిమియా విభీయన, సీనియర్ అసిస్టెంట్ · ఎస్.లక్ష్మణ్‌కుమార్, ఎస్ఏ · ఎస్‌కే ఫర్జానా, జీఎంఎస్‌కే



డాక్టర్ చిన్నా బేబీ కమల ఏరియా ఆసుపత్రి · డాక్టర్ యశుకరారాజు, సీహెచ్‌సీ, చింతలపూడి · డాక్టర్ వి.శ్రీనివాస్, ఎహెచ్, నూజివీడు · డాక్టర్ ఎం. తమజా ఫణికుమార్, సీఎంఎస్ · డాక్టర్ కె.నాగేంద్రకుమార్, మెడికల్ ఆఫీసర్, ఏలూరు · డాక్టర్ కె.లగశ, మెడికల్ ఆఫీసర్, వేలేరుపాడు · డాక్టర్ ఈ.ఉమామహేశ్వరి, మెడికల్ ఆఫీసర్, పుల్ల · డాక్టర్ దేశాయ్ వర్మ, మెడికల్ ఆఫీసర్ · జె.సావిత్రి, స్టాఫ్ నర్స్, వేలేరుపాడు · వి.పావని, పంచాయతీ సెక్రటరీ, విజయరాయి · బి. దుర్గా ప్రసాద్, ఎస్సై, ఎస్బీ · ఎ.శివప్రియ, పీసీ ఎస్బీ · యజీ విల్సన్, సీఐ, విజిలెన్స్ · ఎం.కరిబాబు, అసిస్టెంట్ ఇంజినీర్, విజిలెన్స్ · ఎం. సుబ్బారావు, సీఐ